నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జనగామ

సోమవారం 27 నవంబర్ 2023 | MONDAY, NOVEMBER 27, 2023 | JANAGAON | పేజీలు : 8 PAGES


'రైతుభరోసా' కింద ఎకరాకు రూ. 15వేలు ఇస్తం.. వ్యవసాయ కూలీలకు రూ. 12వేలు ఇస్తం..' ఇది కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఉన్న ఒక హామీ.. ఇలా ప్రకటించి నెల తిరక్కముందే ఆ పార్టీ పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి అంతా తూచ్ అని తేల్చేశాడు. తాముచెప్పిందంతా బూటకమేనని చెప్పకనే చెప్పాడు. భూ యజమాని లేదా కౌలురైతులో ఎవరో ఒకరికి మాత్రమే సాయమందిస్తామని చెప్పి కాంగ్రెస్ మాయమాటలకు అద్దంపట్టాడు. ఎన్నికలు కూడా కాకముందే మాటమార్చిన రేవంత్ తీరుపై అన్నదాతలు దుమ్మెత్తిపోస్తున్నారు. 'ఇలా పూటకోమాట మాట్లాడే కాంగ్రెస్ నేతలను ఎట్లా నమ్ముతరు?.. ఎవరు నమ్ముతరు?' అని ప్రశ్నిస్తున్నారు.. 'రాజకీయానికి నీకు రైతులే దొరికింద్రా' అని రేవంత్‌ను నిలదీస్తున్నారు. కాంగ్రెస్ నేతల మాటలను నమ్మితే నిండా మునుగుడేనని చెబుతున్నారు.

-జనగామ, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ)

# ఎవరో ఒకరికేనట!

**భూ యజమాని లేదంటే కౌలు రైతుకు రైతుబంధు ఇస్తారట**








- ఎన్నికలకు ముందే మాట మార్చిన రేవంత్‌రెడ్డి
- ఒకరికి ఇస్తే ఇంకొకరికి మొండి 'చెయ్యి'
- ఇదీ బూటకపు కాంగ్రెస్ తీరు
- ఆ పార్టీ హామీలన్నింటిపైనా సందేహం!
- రేవంత్‌ది నోరా.. మోరా అంటూ తిట్టిపోస్తున్న రైతులు

2

## మోసాల కాంగ్రెస్‌ను నమ్మొద్దు



పాలకుర్తి మండలం కోతులబాద్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

8

- 60 ఏండ్లు ఆ పార్టీతో అరిగోసపడ్డం.. బీఆర్‌ఎస్ పాలనలోనే రాష్ట్ర అభివృద్ధి
- 3 గంటల కరెంట్ కావాల్నా.. 3 పంటలకు వనరులందించే బీఆర్‌ఎస్ కావాల్నా
- రాజకీయ బ్రోకర్లను ప్రజలు తరిమికొట్టాలి.. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీ ఇవ్వాలి
- ఎన్నికల ప్రచారంలో పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు




## కాంగ్రెస్ ఉంటే కరెంటు ఉండదు

- నాడెవలన్న సచ్చిపోతే స్నానాలకు కూడా కరెంటుండకపోవు..
- మూడు గంటలకు మూడు గుంటలు కూడా పారయ్
- 24గంటల కరెంటుతోనే మేలు
- ఇప్పడే ఎవుసం మంచిగైంది.. మళ్లీ ముంచొద్దు
- భూముల కొట్లాటలు మళ్లీ తేవద్దు
- హస్తం నేతల మాటలపై రైతుల మండిపాటు
- 'కేసీఆర్‌కే మా సపోర్టు' అంటున్న అన్నదాతలు

మధ్య పేజీలో

'కాంగ్రెస్ పాలనలో కరెంటు లేక ఎవుసం ఎడారైంది.. కనీసం ఊళ్లె ఎవలన్న సచ్చిపోతే స్నానాలకు బోరు మోటరు పెడుదామన్నా కరెంటు ఇవ్వని దుస్థితి అప్పటిది.. రాత్రిపూట కరెంటు కోసం పొలాలకాడికిపోయి ఎంతమంది సచ్చిపోయిన్రో లెక్కేలేదు.. మళ్లీ అసోంటి రోజులు రావద్దు..' అంటూ రైతులు, ప్రజలు తేల్చిచెబుతున్నారు. కాంగ్రెస్ అంటున్న మూడు గంటల కరెంటుతో కనీసం మూడు గుంటల భూమి కూడా పారదని, రైతులకు 24గంటల కరెంటు ఉంటేనే అన్నితీర్ల మేలుకలుగుతుందని స్పష్టం చేస్తున్నారు. ధరణితో ఒక్కొక్కటిగా భూ సమస్యలు పరిష్కారమవుతూ ఇప్పడే మంచిగుంటున్నమని, మళ్లీ ఏదో తెచ్చి లేని పంచాయితీలు పెట్టొద్దని సూచిస్తున్నారు. 'కాంగ్రెస్ ఉంటే కరెంటు ఉండదు' అని నొక్కిచెబుతున్నారు.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, నవంబర్ 26

## జనగామ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

- ఆశీర్వదిస్తే ప్రజలకు సేవలందిస్తా.. 365 రోజులు ప్రజలకు అందుబాటులో ఉంటా
- తెలంగాణ ఉద్యమంలో జైలుకుపోయినోన్ని..
- 'కొమ్మూరి'ని చూసి ఊసరవెల్లి సిగ్గుపడుతుంది
- మొదటి జీవోతోనే చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తాం
- బీఆర్‌ఎస్ జనగామ నియోజకవర్గ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

6లో



మద్దూరు మండలం నర్సాయపల్లిలో వృద్ధులను ఓటు అడుగుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి